నోట్స్

# యూనిట్ - 5 : బాలల హక్కులు, పాఠశాలసదుపాయాలు

**నిర్మాణం**


5.0 పరిచయం

5.1 అభ్యాసనా లక్ష్యాలు

5.2 విద్య - హక్కుల ఆధారిత విధానం

5.2.1 విద్యా సందర్భంలో బాలల హక్కులు

5.2.2 విద్యాహక్కు ఒక మానవహక్కు

5.2.3 బాలలకు ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టం - 2009

5.3 సమగ్ర పాఠశాల విధానం (Whole school Approach)

5.3.1 పాఠశాల అర్థం, భావన

5.3.2 అందుబాటు, సమానత్వం, గుణాత్మకత

5.3.3 పాఠశాల వనరులు - భౌతిక వసతులు

5.3.3.1 పిల్లలు కూర్చోవడానికి స్థల సౌకర్యం, పిల్లలకు భద్రతా ఏర్పాట్లు

5.3.3.2 మధ్యాహ్న భోజన వసతి సౌకర్యం

5.3.3.3 రక్షిత త్రాగునీరు, మూత్రశాలలు, ఆటస్థలం, క్రీడా సౌకర్యాలు

5.4 విద్యార్థి కేంద్రిత బోధనాభ్యసన ప్రక్రియలు కల్పించుట

5.4.1 విద్యార్థి కేంద్రిత విధానం - భావన

5.4.2 అభ్యాసకుడిని అవగాహన చేసుకొనుట

5.5 సారాంశం

5.6 మీ ప్రగతిని సమీక్షించుకోండి - సమాధానాలు

5.7 సంప్రదింపు గ్రంథాలు

5.8 అభ్యసన కృత్యాలు


## 5.0 పరిచయం

ఈ కోర్సు విభాగం - I (Block)లో మీరు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మరియు స్థానిక సమాజం మధ్య సంబంధాలు, పాఠశాల అభివృద్ధిలో తోడ్పాటు (contribution), పాఠశాలను

నడిపించడంలో స్థానిక సమాజం ఒక అతి ముఖ్యమైన, విలువైన వనరు. అందుకోసం సర్వ శిక్ష అభియాన్ (SSA) విద్యా హక్కు చట్టం (RTE.Act) కింద ఉదాహరణకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సంఘం (PTA), ఉపాధ్యాయులు తల్లుల సంఘం (MTA) మొదలగున్నవి. ప్రజల భాగస్వామ్యం గూర్చి చర్చించడం జరిగింది.

ఈ విభాగంలో మీరు పాఠశాల వ్యవస్థలు, పిల్లల అభ్యసనంపై వాటి ప్రభావం గూర్చి నేర్చుకుంటారు. పాఠశాల అభివృద్ధి దృష్ట్యా గుణాత్మక విద్య మెరుగుదల కోసం, పాఠశాలలోగల వసతి సౌకర్యాలు, ఇతర వనరుల గురించి, పాఠశాల అభివృద్ధి దృష్ట్యా వాటిని మూల్యాంకనం చేయడం వంటి విషయాలు తెలుసుకోవడం ఒక ఉపాధ్యాయునిగా మీకు ముఖ్యమైన అంశం పాఠశాలలో పిల్లలకు ఆరోగ్యవంతమైన, భద్రతాయుతమైన వాతావరణం, విద్యార్థి కేంద్రిత, స్నేహ పూర్వక ప్రక్రియలను కల్పించడం పాఠశాల వ్యవస్థల బాధ్యత. ఈలాంటి అంశాలన్నింటిని ఒక రాష్ట్రం సంబంధిత వయోగ్రూప్ పిల్లలకు నాణ్యమైన ప్రాథమిక విద్యను తప్పనిసరిగా అందించడానికి (guarantee) ప్రస్తుతం వీటికి వివిధ జాతీయ, అంతర్జాతీయ సదుపాయాలు (provisions) ఉన్నాయి. ఈ యూనిట్‌లో మానవ హక్కుల ప్రణాళికా చట్రంలో బాలల హక్కులు, పాఠశాలలో కల్పించే సదుపాయాలు మరియు తరగతిగదిలో జరిగే బోధనాభ్యసన ప్రక్రియపై వాటి ప్రభావం ఏలాంటిది, వంటి వాటిని గురించి తెలుసుకుంటారు. ఒక ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయునిగా సమగ్ర పాఠశాల అభివృద్ధి భావన, అందులో మీ పాత్రను అవగాహన చేసుకుంటారు.

## 5.1 అభ్యసనా లక్ష్యాలు

ఈ యూనిట్‌ను అధ్యయనం చేసిన తర్వాత మీరు

- విద్యా హక్కు ఒక మానవ హక్కుగా పేర్కొనగలరు.
- మానవ హక్కుల సందర్భంలో బాలలను నిర్వచించగలరు.
- సమగ్ర పాఠశాల విధానం భావనను నిర్వచించగలరు.
- పాఠశాల లోపల, బయటగల వివిధ వనరులను వివరించగలరు
- విద్యాహక్కు చట్టం – 2009 ప్రకారం పాఠశాలలో ఉండవలసిన సదుపాయాల వాస్తవంగా పాఠశాలలో అందుబాటులోగల వనరులను సరిపోల్చగలరు.
- పాఠశాలకు వెళ్ళే పిల్లలకు అందుబాటును కల్గించడంలో ఎదుర్కొనే ఇబ్బందులను ఉదాహరణల ద్వారా చెప్పగలరు.
- పాఠశాలలో పిల్లల నిష్పాదనను ప్రభావితం చేసే కారకాలను చర్చించగలరు.
- విద్యార్థి కేంద్రిత, స్నేహ పూర్వక బోధనాభ్యసన ప్రక్రియలను ఆచరించడం వల్ల ఏర్పడే ప్రభావాలను గూర్చి విశదీకరించగలరు.

నోట్స్

## 5.2 విద్య - హక్కుల ఆధారిత విధానం

పట్టణ ప్రాంతాలలో సర్వసాధారణంగా జరిగే ఈ కింది దృష్టాంతాలను చదవండి. వాటిపై ప్రతిస్పందించండి/ప్రతిబింబంచండి.

1. సోహన్, మంజుల దంపతులు, ఒక హౌసింగ్ సొసైటీలో బట్టలు ఇస్త్రీ చేసస్తూ నివాసముంటున్నారు. వారికి 8 సం॥లు, 10 సం॥లు గల ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు. ఈ దంపతులు అక్షరాస్యులేకాని సాధారణ పాఠశాలకు వెళ్ళలేదు. ప్రతిరోజు ఉదయం 9.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల వరకు కష్టించి పనిచేస్తారు వారిద్దరి పిల్లలు పాఠశాలకు వెళతారు. అయినప్పటికి వాళ్ళుపాఠశాల ముగిసిన తర్వాత, అలాగే సెలవు రోజుల్లో ఆ కాలనీ వాసుల ఇళ్ళ నుండి బట్టలను సేకరించి తలపై మోస్తూ వారి తల్లిదండ్రులకిచ్చి అవి ఇస్త్రీ అయిన తర్వాత మళ్ళీ వాటిని మోసుకొని వెళ్ళితిరిగి కాలనీ వాసులకు అప్ప చెప్పుతారు. ఇది నిత్య కృత్యం కొన్ని సార్లు తక్కువ పని ఉంటే ఆ ఇద్దరు ఆడపిల్లలు ఆయా రోజుల్లో పాఠశాలకు మానేస్తారు. కొందరు కాలనీ వాసులు, తరుచు ఆ పిల్లలతో చేయించుకుంటూ పాఠశాలకు పంపిచకపోతే, వాళ్ళను ఎందుకు పంపించ లేదని అలా చేస్తే ఆ పని నుండి ఆపేస్తామని వారి తల్లిదండ్రులను హెచ్చరించేవారు. ఇక అప్పటి నుండి భయంతో ఆ తల్లిదండ్రులు ఆ పిల్లలను పని చేయించుకోవడం ఆ పేసి పాఠశాలకు పంపిస్తున్నారు.

2. ఒక పట్టణ ప్రాంతంలో మహేశ్ స్వంతంగా కిరాణాదుకాణం నడుపుతున్నాడు. అతడు ఇద్దరు 14 సం॥లు లోపు పిల్లలను పనిలో పెట్టుకొని కిరాణా వస్తువులను వాళ్ళతో కొన్నవాళ్ళకే పంపించేవాడు. అందువల్ల వారు పాఠశాలలో నమోదు కాలేదు. పేద కుటుంబాలన్ని జె.జె క్లస్టరు/పట్టణ మురికి వాడలో నివాసముంటున్నారు. ఈ పిల్లలు వారికి ఒక ఆదాయ వనరుగా ఉన్నారు. మహేశ్ కిరాణ వ్యాపారి ఈలాంటి బడి ఈడు పిల్లలను పనిలో పెట్టుకొని వేదిస్తూ తన వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు దీనికి ఎవరు బాధ్యులు ఆలోచించండి.

3. లాజో అను ఆవిడ ఒక హౌసింగ్ సొసైటీలోని అనేక ఇండ్లలో ఇంటి పనులు చేస్తుంది. ఆమె భర్త రిక్షాను నడుపుతాడు. వారికి ఏడుగురు పిల్లలు. అందులో ఐదుగురు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లలు, మగపిల్లలు మాత్రమే పాఠశాలకు వెళతారు. కూతుళ్ళందరు ఆ సొసైటీ ఇండ్లలో వంట చేయడం అంట్లుతోమడం, బట్టలు ఉతకడం, ఇతర ఇంటి పనులు చేస్తూ, వారి కుటుంబంలో తల్లిదండ్రులకు సహాయం చేస్తుంటారు. కొందరు కాలనీ వాసులు, తమ కూతుళ్ళను దగ్గరిపాఠశాలలో చేర్పించమని చెప్పినా ఆ తల్లిదండ్రులు అందుకు నిరాకరించారు. వాళ్ళను పాఠశాలకు పంపితే తమ కుటుంబ ఆదాయాన్ని భారీగా కొల్పోవలసి వస్తుందని వాదిస్తారు. వీరి పిడివాదనతో ఆ ఆడపిల్లలు తను పాఠశాల విద్యాహక్కును కోల్పోవలసి వస్తుంది.

నోట్స్

పై దృష్టాంతాలు తల్లిదండ్రులు, సమాజం కలిసి చిన్న పిల్లలను మొత్తంగా వేధిస్తూ వారి ప్రాథమిక విద్యా హక్కుకు భంగం కల్గిస్తున్నారు. వ్యక్తిగత, సామాజిక జీవన ప్రమాణాన్ని పెంచడంలో విద్య కీలక పాత్రవహిస్తుందని మీరు అంగీకరిస్తారు. ఆర్థిక పురోగతి, శాస్త్ర, సాంకేతిక అభ్యున్నతి (advancement)తద్వారా పేదరిక నిర్మూలన, సామాజిక సమానత్వం త్వరిత గతిన సాధించడానికి విద్యా అవకాశాలను కల్పిస్తుంది. వ్యకిగత, సామాజిక అభివృద్ధి సాధనలో విద్య ప్రధాన పాత్రవహిస్తుందని తెలియజేయడానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రయత్నం జరుగుతుంది. బడి బయట పిల్లలు (out of school children), డ్రాప్ అవుట్‌లకు ప్రాథమిక విద్యను అందించడానికి అంతర్జాతీయ సంస్థలు, వ్యవస్థలు విధివిధానాలను రూపొందించాయి. ఐక్యరాజ్య సమితి మానవహక్కుల ప్రకటనలో అధికరణం 26,1948 ద్వారా ప్రతి ఒక్కరు విద్యాహక్కు కలిగి ఉన్నారని, ఉచిత నిర్బంధ విద్య తప్పనిసరని పేర్కొంది. మానవ సంపూర్ణ మూర్తిమత్వం అభివృద్ధికోసం అన్ని రకాల విద్యా ప్రక్రియల ప్రయత్నాలు అవసరమని నొక్కిచెప్పింది. తద్వారా మానవ హక్కుల స్ఫూర్తి (Spirit) బలపడుతుంది. అందరికి గుణాత్మక విద్య కోసం ప్రాథమిక హక్కుగా ఉపకరిస్తుంది. అంతర్జాతీయ ఆర్థిక, సాంఘీక, సాంస్కృతిక హక్కుల వేదిక (ICESCR) యొక్క అధికరణం 13లో విద్య గురించి పేర్కొంటూ “విద్య ఒక మానవ హక్కులని ఈ మానవ హక్కులని, వాస్తవీకరించడంలో అని ఒక విడదీయలేని సాధనమని” స్పష్టపరిచింది. మహిళా సాధికారత, ప్రమాదకరమైన పనుల నుండి పిల్లలకు రక్షణ, శ్రమ దోపిడి నుండి అరికట్టుట, మానవ హక్కుల ఉన్నతీకరణ, అభివృద్ధి పరిసరాల పరిరక్షణ, జనాభా నియంత్రణలో విద్య కీలక పాత్ర వహిస్తుందని చెప్పవచ్చు. (చినోబో, 2005)

## 5.2.1 విద్యాసందర్భంలో బాలల పక్కులు




**పటం :** http://www.studentsoftheworld.info/sites/society/childabuse.php

**కృత్యం - 1**

పిల్లలపై పెరుగుతున్న వేధింపులపై రెండు సంఘటనలను రాయండి (పై తెలిపిన ఉదాహరణలు కాకుండా) అవి మీ పాఠశాలల లేదా మీ ప్రాంతంలో మీరు ప్రత్యక్షంగా చూసినవి, చదినవి, లేదా విన్నవికావచ్చు. అసంఘటనలపై మీ ప్రతిచర్యలను వర్ణించండి మరియు బాధిత పిల్లల సహాయం కోసం మీరు తీసుకొనబోయే చర్యలను ప్రతిపాదించండి.

ప్రతి సమాజంలోని పిల్లలు వేధింపులు, దాడులకు (abused and exploited) గురువుతున్నారని మీకు తెలిసే ఉంటుంది. ఒకసారి మీ చుట్టూగల ప్రదేశాలను చూస్తే వాటిలో బాలకార్మికత్వం, తల్లితండ్రులు పిల్లలనుకొట్టడం, ఉపాధ్యాయులు విద్యార్థులను శారీరకంగా దండించడం, పాఠశాలలో లింగం, కులం, వర్గం వారిగా వివక్ష మొదలగు సంఘటనలు తరుచు అగుపిస్తాయి. ఒక వ్యక్తి మొక్క మూర్తిమత్వం నిర్మాణంగా ఉపాధ్యాయుడు కీలక పాత్రవహిస్తాడు. మంచి ఉపాధ్యాయుడు విద్యార్థిమేధస్సులో మనోముద్రణ జరిగి జీవితాంతం గుర్తుంటాడు. శిశు వికాసంలో ఇంటి తర్వాత ఉపాధ్యాయుడే ప్రభావాన్ని కల్గిఉంటాడు.

ఒక ఉపాధ్యాయుడుగా, మీ ప్రాంతంలోగల మీ పాఠశాలలో పిల్లలకు తరగతిగదిలో భద్రతాపూరిత, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించడం మీ పెద్ద బాధ్యత. అందుకొరకు మీరు కేవలం ఒక జ్ఞానం విస్తారకుడు/వ్యాపకుడిగా అభ్యసన కర్తగానే కాకుండా ఒక మెంటర్ (mentor), మార్గదర్శకుడు, నాయకుడు, రక్షకుడు మరియు సామాజిక మార్పులో ఒక శక్తివంతమైన ఏజెంటుగా వ్యవహరించాలి. పిల్లలపై వేధింపులు దాడులు/ఆకృత్యాల నుండి రక్షణకై విద్యా సందర్భంలో (educational context) బాలల హక్కులను గురించి మీకు అవగాహన చేసుకోవలసిన అవసరముంది.

**'బాలురు/బాలిక' నిర్వచనం :**

బాలల హక్కులపై ఐక్య రాజ్యసమితి వేదిక (UNCRC) బాలుడు/బాలికపై ఇచ్చిన నిర్వచనాన్ని అత్యధిక దేశాలు ఆమోదించాయి. అంతర్జాతీయ చట్టం ప్రకారం, బాలుడు/బాలిక అనగా 18 సం॥లు కంటె తక్కువ వయస్సు కల్గిన ప్రతి మానవుడు అని నిర్వచించబడింది. భారతదేశంలో కూడ 18 సం॥ల కంటే తక్కువ వయస్సు కల్గి ఉన్న వ్యక్తులందరు చట్టం ప్రకారం బాలలే

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 1**

**ఈ కింది ప్రశ్నలకు సమాధానాలను ఇచ్చిన స్థలంలో రాయండి**

1. భారతదేశంలోని ఏ వయస్సు పై బడిన వ్యక్తులకు (ఆడ లేదా మగ) కింది అంశాలపై చట్టం అనుమతిస్తుంది.

   ఎ) వివాహం చేసుకోవడం

బి) డ్రైవింగ్ లైసెన్స్ పొందడం

సి) ఓటు హక్కును వినియోగించుకోవడం

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

అందువలన వ్యక్తులందరు తమ ప్రాంతం/పట్టణం/గ్రామంలో గల 18 సం॥ల కంటె తక్కువ వయస్సుగల పిల్లలందరి రక్షణ సహకరించాలి.

2. పిల్లల పట్ల ఎందుకు అత్యంత శ్రద్ధ వహించాలి? ఎందుకనగా

ఎ) పాలకుల (govt) నిష్క్రియాత్మక చర్యలవల్ల వారి జీవన స్థితిగతులు వయోజనులకంటె పిల్లలకు ఎక్కువగా రక్షణ లేకుండా ఉన్నాయి.

బి) మన సమాజం, ఇతర సమాజాలలోగాని సహజ హతంకోసం తీసుకునే నిర్ణయాలలోగాని వ్యవహారాలలోగాని పిల్లల వ్యక్తిత్వాన్ని వారి ఆలోచనలు సామర్థ్యాలను పరిగణనలోకి తీసుకోవడంలేదు.

సి) పిల్లలు ఓటు వేయలేరు. వారివాదనలను/మాటలను వినిపించుకోరు

డి) పిల్లలపై జరిగే వేధింపులు దాడులు/ఆకృత్యాల నుండి వారికి రక్షణలేదు.

బాలల హక్కులపై ఐక్యరాజ్య సమితి వేదిక (CRC) బాలల హక్కుల రక్షణలో అత్యంత ముఖ్యమైన అంతర్జాతీయ చట్టబద్ధమైన సాధనం. బాధితులైన పిల్లలకు వయోజనుల నుండి రక్షణకు ప్రత్యేక మార్గదర్శనం చేయాల్సిన అవసరం ఉంది కాబట్టి ఈ వేదిక మానవ హక్కులపై దృష్టి సారిస్తుంది. ఈ బాలల హక్కుల వేదిక లక్షణాల గురించి మీకు అవగాహన కల్గిఉండాలి. అవి

i) ఇది 18 సం॥ల వయస్సు వరకు గల బాల బాలికలకు అందులోను వారు బాల్యవివాహాలు చేసుకొని పిల్లలను కల్గి ఉన్నను వర్తిస్తుంది.

ii) "పిల్లవానిపై అత్యంత శ్రద్ధ' 'వివక్ష లేకుండుట' మరియు 'పిల్లల ఆలోచనలను/మాటలను గౌరవించడం' వంటి సూత్రాలు ఈ వేదికను మార్గదర్శనం చేసింది.

iii) పిల్లల పెరుగుదల, అభివృద్ధికి తగిన అనుకూల వాతావరణాన్ని కల్పించడానికి కుటుంబం యొక్క ప్రాధాన్యతను నొక్కిచెబుతుంది.

ఐక్య రాజ్యసమితి బాలలహక్కుల వేదిక నాలుగు రకాల పైర, రాజకీయ, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక హక్కులపై దృష్టి సారిస్తుంది. అవి

- జీవించడం

- అభివృద్ధి
- రక్షణ
- భాగస్వామ్యం

ఈ హక్కులు ఒక దానిపై మరొకటి ఆధారపడి ఉన్నాయి. కాని స్వభావం రీత్యా అవి రెండు రకాలుగా అనగా తక్షణ హక్కులు, పురోగమన హక్కులుగా వర్గీకరించబడినవి.

**తక్షణ హక్కులు (Immediate rights) :**

అనగా ఇవి (పౌర, రాజకీయ హక్కులు) ఈ సమస్యలకు సంబంధించిన అవి ఎ) వివక్ష బి) దండన సి) నేరపూరిత కేసులలో సరైన విధంగా వినే హక్కు డి) బాలనేరుస్థుల న్యాయం కోసం ప్రత్యేక వ్యవస్థ ఇ) జీవించే హక్కు ఎఫ్) జాతీయత హక్కు జి) కుటుంబంలో పునఃఏకీకృతం చేందే (re-unification) హక్కు

**పురోగమన హక్కులు (progressive rights) :**

ఇవి వెంటనే శ్రద్ధ వహించడానికి, చర్య తీసుకోవడాన్ని డిమాండు చేస్తాయి. వీటిలో ప్రధానంగా ఆరోగ్యం, విద్య మరియు ఇతర ఆర్థిత, సాంఘిక మరియు సాంస్కృతిక హక్కులు కూడి ఉంటాయి. ఈ హక్కులకు సంబంధించి బాలల హక్కుల వేదిక అంతర్జాతీయ చట్రానికి లోబడి అవసరమైన సహాయం తీసుకొని వనరుల లభ్యతను బట్టి అయా దేశాలు/రాజ్యాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరింది.

అందువల్ల విద్యాహక్కు బాలల హక్కుల వేదిక పురోగమన మానవ హక్కుల వర్గంలోకి వస్తుంది. పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులుగా మీ పిల్లలందరిని నిరంతరం పర్యవేక్షిస్తూ కింది వాటి నుండి వారిని కాపాడాలి.

- ఆకృత్యాలు (exploitation)
- వేధింపులు (abuse)
- తక్కువ చేసి చూడడం/అమానవీయంగా చూడడం (degrading treatment or in human)
- పట్టించుకోకపోవడం (neglect)

పిల్లలందరిని సాంఘీక, ఆర్థిక లేదా భౌగోళిక పరిస్థితులలో వేధింపులు, ఆకృత్యాల నుండి రక్షించవలసిన అవసరం ఉంది.

**కృత్యం - 2**

- పాఠశాల లోపల, బయట గల పిల్లలపట్ల శ్రద్ధ వహించి మీరు వారిని కాపాడవలసిన అవసరాన్ని దృష్టియందు కొంచుకొని పిల్లలను ఐదు రకాలుగా వర్గీకరించి జాబితా తయారుచేయండి ఉదాహరణకు వీధి బాలలు

నోట్స్

- పాఠశాల లోపల, బయట వేధింపులకు, ఆకృత్యాలకు గురయ్యే పిల్లలను గుర్తించి వాటి బారి నుండి రక్షించడానికిగల మార్గాలను అన్వేషించండి.

## 5.2.2 విద్యా హక్కు ఒక మానవహక్కు

విద్య ఒక మానవ హక్కుగా అంతర్జాతీయ చట్టపర (legal) సాధనాలు ఆమోదించామని ఇంతకు ముందు సెక్షన్‌లో మీరు చదివి ఉన్నారు. భారత రాజ్యాంగం కూడ బాలలకు గల ఈ కింది హక్కులుంటాయని హామీ (guarantee) ఇస్తుంది.

1. 6 – 14 సం॥లలోపు వయస్సుగల పిల్లలందరికి ఉచిత, నిర్బంధ ఎలిమెంటరీ విద్యాహక్కు (అధికరణం – 21A)
2. 14 సం॥లు నిండే వరకు పిల్లలందరిని ప్రమాదకర పనుల నుండి రక్షణ పొందే హక్కు (అధికరణం – 24)
3. వయస్సుకు సరిపడని లేదా బలహీనులను ఆయా వృత్తులలో చేర్చుట, ఆర్థిక అవసరాల దృష్ట్యా వేధింపుల నుండి రక్షణ, బలవంతం చేయడం నుండి కాపాడే హక్కు (అధికరణం – 39 (e))
4. నైతికంగా, భౌతికంగా నియంత్రిలేని, ఆకృత్యాలనుండి బాల్యాన్ని, యువతను రక్షించడానికి వ్యక్తులందరి స్వేచ్ఛ, హుందాతనం (dignity) వంటి పరిస్థితులలో హక్కు (అధికరణం – 39 (f))

పిల్లలకు విద్య ద్వారా మౌళిక స్వేచ్ఛను కల్పించడంలో, మానవ హక్కులను గౌరవించి అవి బలపడడంలో పాఠశాల కీలక పాత్రవహిస్తుంది. పాఠశాలలో కల్పించే విద్య మానవ మూర్తిమత్వ ఖివృద్ధిని సాధించడానికి తగిన మార్గదర్శనం చేస్తుంది. హక్కుల ఆధారిత విధానం ద్వారా కల్పించే విద్య 'ఆదర్శవంతమైన' లక్షణం గల పాఠశాల అందరికి ఉచిత, నిర్బంధ నాణ్యమైన విద్యను అందిస్తుంది. రాష్ట్రం, అందులోని సంస్థలు అనగా పాఠశాల పాలనా నిర్మాణాలు (SMC, PTAs), విద్యామంత్రిత్వ శాఖ ద్వారా ప్రజా విద్యను బలపరిచే ఆశయాన్ని కల్గిఉంటుంది. విద్యా హక్కును అమలు చేయడంలో రాష్ట్రం ఈ విధానం ద్వారా జవాబుదారీతనం వహిస్తుంది. అందరికి గుణాత్మక విద్యను అందించడం, వివక్షతను తొలగించడంలో ఈలాంటి విధివిధానాలు, ఆచరణలను రాష్ట్రాలు అనుసరించాలి. అయితే రాష్ట్రాలకు ఇదొక సవాలు.

## 5.2.3 బాలలకు ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టం – 2009

మనదేశంలో సార్వత్రిక ఎలిమెంటరీ విద్య (UEE) సాధనకు జరుగుతున్న ప్రయత్నాల గురించి తెలుసుకోవడం ఒక ఎలిమెంటరీ ఉపాధ్యాయునిగా మీకు ఎంతో ప్రధానమైనది. కోర్సు–I లో మూడు పథకాల గురించిన వివరాలు తెలుసుకొని ఉన్నారు. వాటిని మనం ఒకసారి సంక్షిప్తంగా సమీక్షించుకుందాం.

స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వం బాలలకు ఉచిత, నిర్బంధ, గుణాత్మక ప్రాథమిక విద్యను అందించుటకుగాను వివిధ విధి విధానాలు (policies), కార్యక్రమాలు తీసికొని వచ్చింది. అందరికి విద్య (EFA) లక్ష్యాలను సాధనకోసం ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కొవడం కోసం ప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ఇతరులు భాగస్వామ్యంతో కలిసి పనిచేస్తున్నాయి. భారత దేశ స్వాతంత్ర్యానంతరం వివిధ కమీషన్‌లు, కమిటీలు జాతీయ పురొగతి, భద్రతకోసం విద్యావ్యవస్థను పునర్వ్యవస్థీకరించి పునర్‌నిర్మించవలసిన అవసరాన్ని వ్యక్తపరిచాయి.

సార్వత్రిక ఎలిమెంటరీ విద్యామిషన్‌ను కొనసాగించుటకు 2000 సం॥లో దేశంలోని 38 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో భారత ప్రభుత్వం సర్వశిక్ష అభియాన్ (SSA) ను ప్రారంభించింది. నిర్ధిష్ట సమయంలో మూలాధార సంస్థల ద్వారా గుణాత్మక విద్యను అందించి తద్వారా (UEE) ను సాధించడం SSA ప్రాథమిక లక్షణం గతంలోని ఆదేశిక సూత్రం, 86వ రాజ్యాంగ సవరణ చట్టం. 2002 ద్వారా ఒక ప్రాథమిక హక్కుగా ఆవిర్భవించింది. 6 – 14 సం॥ల వయస్సుగల పిల్లలందరికి ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యను అందించడానికి ఈ చట్టం కృషి చేస్తుంది.

అధికరణం 21 A ప్రకారం "విద్యాహక్కు చట్టం నిర్దేశించిన ప్రకారం 6 – 14 సం॥ వయస్సులోపలి పిల్లలందరికి రాష్ట్రం (State) ఉచిత, నిర్బంధ విద్యను అందిస్తుంది".

అధికరణం 21 A కింద బాలలకు ఉచిత, నిర్బంధ విద్యాహక్కు (RTE) చట్టం – 2009 చేయబడింది. దీని అర్థం ఏమిటంటే ప్రతి బాల/బాలిక సంతృప్తికరమైన, నాణ్యమైన పూర్తిస్థాయి ఎలిమెంటరీ విద్యను పొందే హక్కు కల్గిఉంటారు. ప్రత్యేక ప్రమాణాలు, అర్హతలు, నియమాలు కల్గిన సాధారణ పాఠశాల విద్యావకాశాలను కల్పిస్తుంది. "నిర్బంధ విద్య" అనుపదం పిల్లల ప్రవేశం, పాఠశాలకు హాజరుకావడం, ఎలిమెంటరీ పాఠశాల విద్యను పూర్తిచేయడం కోసం అవకాశాలు కల్పించడం సంబంధిత ప్రభుత్వానికి తప్పనిసరిచేస్తుంది. "ఉచిత విద్య" అనగా పాఠశాలలో చేరిన పిల్లవాడు ఎలిమెంటరీ విద్యను పూర్తిచేసే వరకు, ఎలాంటి ఫీజు లేదా ఖర్చులు (ట్యూషన్ ఫీజు, ఏకరూప దుస్తులు, పుస్తకాలు, అధ్యయన సామాగ్రి) అడ్డంకిగా ఉండవు.

విద్యాహక్కు చట్టం – 2009, అధికరణం – 21A భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుగా చేర్చబడి ఒకటవ ఏప్రిల్, 2010 నుండి అమలు పరుచబడుతుంది. 6 – 14 సం॥లలోపు వయస్సుగల ప్రతి పిల్లవానికి ప్రాథమిక విద్యను పొందేందుకు విద్యా హక్కు హామీ ఇస్తుంది. సూచించదగిన గుణాత్మక విద్యని పిల్లవాడు పొందే హక్కుగా చట్టబద్ధమైన చట్టంగా ఈ చట్టం తగిన న్యాయం చేస్తుంది. అలాంటి విద్యా వ్యవస్థ సమానత్వం, వివక్షలేకుండట అనే సూత్రాలపై ఆధారపడి ఉంది మరో మాటలో చెప్పాలంటే ఎలాంటి ఆందోళన, ఒత్తిడి భయంలేని విద్యను అందిస్తుంది.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 2**

**ఈ కింది ప్రశ్నలకు సమాధానాలను ఇచ్చిన స్థలంలో రాయండి**

1. విద్యాహక్కు కాకుండా, పిల్లలకు వర్తించే ఇతర రాజ్యాంగ అవకాశాలను/హక్కులనే ఏవేని రెండింటిని రాయండి

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 5.3 సమగ్ర పాఠశాల విధానం (Whole School Approach)

### 5.3.1 పాఠశాల అర్థం, భావన

**కృత్యం - 3**

- దగ్గరలోని ఏదైన పాఠశాలను సందర్శించండి. అందులోగల భౌతిక, మానవ వనరుల లభ్యతను జాబితాగా తయారుచేయండి. మీ పాఠశాలతో ఆ పాఠశాలను వనరుల లభ్యతపై పోల్చి చూడింది.

సెక్షన్ 5.3.2లో 6 - 14 సం॥లోపు పిల్లలందరికి సమీప పాఠశాలలో ఎలిమెంటరీ విద్య పూర్తయ్యే వరకు ఉచిత, నిర్బంధ విద్య తప్పని సరిగా కల్పించడం రాజ్యం (state) యొక్క బాధ్యత అని విద్యా హక్కు చట్టం - 2009 ద్వారా చర్చించడం జరిగింది. ఈ చట్టం ద్వారా అందుబాటు, సమానత్వం, గుణాత్మకత వంటి సమస్యలకు తీసుకోవల్సిన చర్యల గురించి చట్టం సూచిస్తుంది. అందువల్ల పిల్లవానికి అందవలసిన హక్కులు (entitlements) గురించి (UEE) సాధనలో నమూనా విధానంలో మార్పును పరిశీలించవచ్చు. ఇప్పుడుమనం పాఠశాల భావనను గురించి తెలుసుకుందాం.

ఒక జట్టుగా బోధనాభ్యసన జరపడానికి గల ప్రదేశం/స్థలమే పాఠశాల. ఈ కృత్యంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు నిమగ్నమౌతారు. ప్రపంచంలోని చాలా దేశాలలో సర్వసాధారణంగా ప్రాథమిక, ద్వితీయ పాఠశాలల పేరుతో వేర్వేరు వయస్సు స్థాయిలు, వివిధ రకాల పాఠశాలలుగా నిర్వహిస్తారు. వాటిలో ప్రాథమిక పాఠశాలరకం చిన్న పిల్లల కోసం మరియు ద్వితీయ పాఠశాలల రకం యుక్త వయస్సు వారికోసం కేటాయించబడతాయి.

పాఠశాల అనగా ప్రభుత్వం (కేంద్రం/రాష్ట్రం) లేదా యూనివర్సిటీ లేదా చట్టపరమైన బోర్డులేదా ఇతర ఏజెన్సీ నిర్దేశించిన లేదా గుర్తించిన కోర్సు అధ్యయనాన్ని చేపట్టే వేదిక. ప్రమాణాల దక్షతకు ఇది వివిధ రకాల అధికార యంత్రాంగం ఉదాహరణకు విద్యాడైరక్టరేటు, మున్సిపల్ కార్పొరేషన్‌లకు సంతృప్తికరంగా పనిచేస్తుంది. ఇది విద్యార్థులకు క్రమానుగతంగా తరగతులు నిర్వహించి వారిని ప్రభుత్వం నిర్వహించే పబ్లిక్ పరీక్షలకు పంపిస్తుంది. (పజంకార్ మరియు పజంకార్, 2010)

సులభ పదాలలో చెప్పాలంటే పాఠశాల ఒక వేదిక. అది

- సరిపడునంత ఉపాధ్యాయులను కల్గి ఉంటుంది.
- విద్యార్థులను అభ్యసనలో నిమగ్నం చేస్తుంది.
- సరపడునంత స్థలంలో భవనాన్ని కల్గి ఉంటుంది.
- తరగతి గదులు, ఫర్నీచర్, ఆటస్థలం, మూత్రశాలలు, త్రాగునీరు, ఇతర వనరులతో నిండి ఉంటుంది.
- పిల్లల సంపూర్ణ మూర్తిమత్వం అభివృద్ధికి తగిన వాతావరణాన్ని కల్పిస్తుంది.

ఈ విధంగా ప్రస్తుత సమాజంలో పాఠశాల వివిధ రకాల పాత్రలను నిర్వహిస్తుంది.

### 5.3.2 అందుబాటు, సమానత్వం, గుణాత్మకత

విద్యా హక్కుచట్టం – 2009లో అవకాశం కల్పించినట్లుగా ఎలిమెంటరీ పాఠశాల పిల్లలందరికి కల్పించే సౌకర్యాలు, వనరులను గురించి ఈ దశలో తీసుకోవలసిన అవసరం మీకు ఎంతైనా ఉంది. SSA ద్వారా ఈ కార్యక్రమాలు నిర్దిష్ట సమయంలో అమలు పరచబడుతున్నాయని మీకు తెలుసు. విద్యాహక్కు చట్టం – 2009 అమలు పరచడం ద్వారా సమగ్ర పాఠశాల విధానం అనగా అందుబాటు, సమానత్వం, గుణాత్మకతపై దృష్టి సారిస్తుంది. ఈ భావలన్ని ఒకదానికొకటి సంబంధం కలిగి ఉన్నాయి మరియు ఒక దానిపై ఇంకొకటి ఆధారపడి ఉన్నాయి. ఈ భావనలన్నిటి అర్థాన్ని వేర్వేరుగా చర్చించడం జరుగుతుంది. అప్పుడే మీరు సమగ్ర పాఠశాల విధానంలో ఎలా సమైక్య పరుచబడినాయని అవగాహన చేసుకుంటారు.

**అందుబాటు (Access) :**

మొదటగా పాఠశాల భౌతిక వసతుల అందుబాటు సమస్యను గురించి చర్చిద్దాం.

**కృత్యం – 4**

కింద ఇవ్వబడిన ఉదాహరణలను చదవండి చిత్రాన్ని గమనించండి.

**దూర పాఠశాలలు (Distant school) (PROBE - 1999)**

రాజస్థాన్ రాష్ట్రంలో సవాయి మాధోపూరీ పరిధిలోగల దూడపుర గ్రామంలో పాఠశాల ఒక ప్రత్యేక కొండపైన గలదు. చిన్న పిల్లలు దానిని చేరుకోవడం కష్టతరం. వర్షకాలంలో ఆ దారిఅంతా నీళ్ళతో నిండి ఉండడంవల్ల వారాల కొద్ది కొన్నిసార్లు కొన్నినెలలు పాఠశాల మూసి ఉంటుంది.

ఉత్తర ప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ జిల్లాలగల చక్త్రోదార్‌లో పాఠశాల అనేది లేదు. దగ్గరలోని జ్ఞాన్‌పూర్ గ్రామంలో ప్రభుత్వం పాఠశాలకు బజారుగుండ వెళ్ళాలి. ఈ పాఠశాల దూరంగా ఉండడం వల్ల పిల్లలకు అభద్రతతో కూడినది ఉంది.

మధ్య ప్రదేశ్ సిధిలోని ఆటరావన్ లోగల పాఠశాల అనేక గ్రామాలకు అందుబాటులో ఉంది. చాలా నివాస ప్రాంతాలు పాఠశాలకు 2.3 కి.మీ దూరంలో ఉన్నాయి.



**పటం :** Source : http://www.the Hindu.com/education/article 2134454.ece

ఆంధ్ర – ఒడిషా సరహద్దులో కోరాపుట్ దగ్గర గల పాఠశాలకు బాలికలు వెళ్ళుతున్న దృశ్యం – వీరు 6 కి.మీ నడిచి పాఠశాలకు చేరుకోవాలి.

భౌతిక వసతుల అందుబాటు సందర్భంలో పట్టణ/పాక్షికపట్టణ/గ్రామీణ/గిరిజన పాఠశాలలో నమోదుకావడానికి పిల్లలను ఎదుర్కొనే సమస్యలను చర్చించండి. ఒక ఉపాధ్యాయునిగా మీరు పనిచేసే ఎలిమెంటరీ పాఠశాల (పట్టణ/పాక్షికపట్టణం/గ్రామీణ/గిరిజన)లో మీ అనుభవం ద్వారా కొన్ని ఉదాహరణలు పేర్కొనండి.

దేశంలో ప్రత్యేకించి గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో నివాస ప్రాంతాల నుండి పాఠశాలలు దూరంగా ఉండడం తీవ్రమైన సమస్య. ఒక పాఠశాల పిల్లలు నడవగలిగే దూరంలో అందుబాటులో ఉండాలి. పాఠశాలలు నివాసాలకు దగ్గరగా లేకుంటే ఆ నివాస ప్రాంతంలో ఉండే పిల్లలు పాఠశాలలో ప్రవేశం పొందినను పాఠశాల విద్యను పూర్తిచేయలేరు. విద్యాహక్కుచట్టం ప్రకారం పాఠశాలలు 'సమీప ప్రాంత పరిధి' లేదా 'నిర్ధిష్ట ప్రాంతంలో' పిల్లలకు అందుబాటులో ఉండాలి. ఆ పరిధిలోనే పాఠశాలలు ఉండునట్లు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసికోవాలని చట్టం స్పష్టం చేసింది. ఇది పాఠశాల మ్యాపింగ్ అభ్యాసం వల్ల సాధ్యపడుతుంది. దీని వల్ల ఒక పాఠశాల అనేక సమీప ప్రాంతాలకు అందుబాటులో ఉంటుంది. (మధ్య ప్రదేశ్ రాష్ట్రం సిధిలోని అటర్వాన్‌లోగల పాఠశాల ఉదాహరణను సంప్రదించండి). ప్రత్యామ్నాయంగా ఒక నివాసప్రాంతం ఒకటి కంటె ఎక్కువ పాఠశాలలకు అనుసంధానించ బడి ఉంటుంది. పాఠశాల మ్యాపింగ్ అంతరాలను గుర్తించి ఎక్కడెక్కడ నూతన పాఠశాలలు ఏర్పాటు చేయాలో సూచిస్తుంది.

సార్వత్రిక ఎలిమెంటరీ విద్యాసాధన భౌతిక పరమైన అందుబాటు ఒక సాంఘీక అందుబాటు సమస్యగా ప్రధానమైనది. భారతదేశపు భిన్న సంస్కృతి, భాషలు, జాతులు, భౌగోళిక విస్తరణ పిల్లల విద్య అందుబాటుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ఉదాహరణకు ఒక గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల అందుబాటులలో లేకుంటే ఆ గ్రామంలో బాలికలు ఎలిమెంటరీ పాఠశాల విద్యను పూర్తిచేయలేరు. తల్లిదండ్రులు ఆ గ్రామంలో ప్రాథమిక పాఠశాల వరకు ఉంటే 5వ తరగతి వరకే చదివిస్తారు. వారి పిల్లలను ఇతర గ్రామాలకు పంపించడానికి ఇష్టపడరు. ఇలాంటి సాంప్రదాయ, సంస్కృతిపరమైన మనస్తత్వాలు కల్గిన తల్లిదండ్రుల పట్ల ఒక ఉపాధ్యాయునిగా మీరు సున్నితంగా వ్యవహరించాలి ఈలాంటి సాంఘీకపరమైన గ్రాహ్యశక్తి, వివక్షపూరిత వైఖరిని మార్చడానికి ప్రయత్నించాలి. విద్యా ప్రణాళిక కూడ పిల్లలు పాఠశాల బయట గడించే అనుభవాలకు అంతర్గతంగా అనుసంధానించి పాఠ్యపుస్తకాలను రూపొందించాలి. పాఠశాల అనుభవాలు పిల్లల మాతృభాష, సమాజం, జీవన విధానంపై పునర్బలనం చెందించాలి. దానితోపాటుగా విశాల ప్రపంచం నుండి అభ్యసించేటట్లు ప్రోత్సహించాలి.

**సమానత్వం (Equity) :**

**కృత్యం - 5**

మీ తరగతిలో కింది వర్గాలకు చెందిన పిల్లల జాబితాను తయారుచేయండి

షెడ్యూలు కులం (SC) షెడ్యూలు జాతి (ST), వికలాంగులు, ముస్లిం మైనారిటీలు, వలసదారులు, ఇతర కేటగరీల పిల్లలు తరగతి హాజరు రిజిష్టరు తీసుకొని ఒక నెలల వారి హాజరును పరిశీలించండి. వారి హాజరుస్థితి ఏమిటి? ఇతర విద్యార్థులతో పోల్చిచూస్తే ఎలా ఉంది? బాల బాలికల మధ్య హాజరులో ఏమైనా తేడా కనిపించిందా? హాజరు తక్కువగా ఉన్న విద్యార్థులచే అందుకు కారణాలను చర్చించండి. వారు ఎందుర్కొనే సమస్యలు జాబితాను రూపొందించండి.

లైంగికత (gender), సామాజిక వర్గాలలోగల అంతరాలను పూడ్చి పిల్లలందరికి సమాన అవకాశాలు కల్పించడం SSA ప్రధాన లక్ష్యాలలో ఒకటి. ఈలాంటి పిల్లల హక్కుల విధానం ఆ పిల్లల బహిష్కరణ సమస్యలను సమగ్రరూపంలో విద్యాహక్కు చట్టం పరిష్కార దిశను సూచిస్తుంది. విద్యార్థి హాజరును దాచి ఉంచే పరిస్థితులు పాఠశాలలో భాగస్వామ్యం గురించి తెలుసుకోవడం ఒక ఉపాధ్యాయునిగా మీకు ప్రధానమైనది.

ఉదాహరణకు ఒక పాఠశాలలో ప్రవేశం పొందక ముందునుంచే బహిష్కరణ మొదలవుతుంది. పాఠశాలకు వెళ్ళేదారిలో వేధింపులు, భయం, తరగతిగదిలో పిల్లలను విమర్శించడం వల్ల తల్లిదండ్రులు వారి పిల్లలను (ప్రత్యేకించి బాలికలను) చదువుపట్ల నిరుత్సాహపరుస్తారు. ఈలాంటి వివక్షత సమస్య అన్ని కేటగరీల, అననుకూల, అణగారిన వర్గాల పిల్లల్లో (disadvantaged and deprived) ఉంది. UEE సాధనలో భాగంగా బాలికలల కోసం SSA వివిధ కార్యక్రమాలు చేపట్టింది. వాటిలో భాగమే

నోట్స్

ఎలిమెంటరీ స్థాయిలో బాలికలకు జాతీయ విద్యాకార్యక్రమం (NPEGEL) కస్తూర్బాగాంధీ విద్యాలయాలు (KGBVs) మహిళా సమాఖ్య (MS)

చెప్పుకోదగినంతగా బాలికల నమోదుశాతం మెరుగుపడినప్పటికి, అననుకూల వర్గాల సమాజాలలో బడిబయటగల బాలికల శాతం ఇంకా అధికంగానే ఉంది. కావున అందుబాటు కూడ ఇప్పటికి ఒక సమానత్వ సమస్యగా ఉంది. మరియు అందుబాటు అవసరాలను తీర్చడం కీలకమైన సవాలు. సమానత్వంపై చేసే ప్రయత్నాలు గుణాత్మక విద్యపై ప్రభావం పడుతుంది. సమానత్వం, గుణాత్మకత రెండు అంతర్గతంగా అనుసంధానించబడి ఉన్నాయి. విద్యాహక్కు చట్టం ప్రకారం సమానత్వంతో కూడిన గుణాత్మక విద్యా సాధనకుగల అవసరాలను మెరుగుపరచాలి. అందుకోసం వివిధ గుణాత్మక అంశాలు అనగా విద్యాప్రణాళిక, పాఠ్యపుస్తకాలు, బోధనాభ్యసన సామాగ్రి, తరగతిగది స్థల వినియోగం, మౌళిక వసతులు, ఉపాధ్యాయ శిక్షణపై దృష్టి సారించాలి. అందుకు తీసుకొనే కొన్ని సహాయ చర్యలపై దృష్టి పెటాల్సిన అవసరం ఉంది. అని

- రవాణాసౌకర్యాలు
- పిల్లలను పాఠశాలకు తీసికొనిపోవడానికి తగిన ఏర్పాటు
- మంత్రణం నిర్వహించడం
- గృహ భారాన్ని పాఠశాలతో సమతూకం చేయడానికి పిల్లలకు సహాయపడటం
- కష్టించే స్వభావాన్ని బట్టి విద్యాపరమైన సహకారం అందించడం
- తల్లిదండ్రులు, సమాజ సహకారం

ఒక ఉపాధ్యాయునిగా పిల్లలతో వ్యవహరించునపుడు ఏలాంటి వివక్షలకు తావు ఇవ్వకూడదు. సమ్మిళిత విధానాలను ఆచరించడంలో అవరోధం కలిగించే ఇతర లక్షణాలు కింది విధంగా ఉంటాయి.

- పిల్లలు కూర్చుండడానికి ఏర్పాట్లు, అణగారిన వర్గాల పిల్లలను (SC/ST etc)వెనుక బెంచీలపై కూర్చొబెట్టడం.
- పాఠశాలలో జరిగే వివిధ కార్యకలాపాలు, వేడుకలలో వారిని పాల్గొన నీయకపోవడం
- వారితో మాట్లాడకపోవడం, వారి తరగతిపని/ఇంటిపనిని చెక్‌చేయకపోవడం
- పాఠశాలలోగల వసతులను అనగా నీటి కుళాయిలు, వాటర్‌కూలర్‌లు, పాఠశాల క్యాంటీన్‌లు ఇతరులను వినియోగించుకోకుండా నిరాకరించడం.
- పాఠశాల పరిసరాలను శుభ్రపరచడం, మూత్రశాలను శుభ్రంచేయడం వంటి పనులలో వారిని చేయమనడం.

నోట్స్

ఒక వేళ ఈలాంటి వివక్షతో కూడిన కృత్యాలను పాఠశాలలో ఆచరిస్తే వాటిని మీరు నిరుత్సాహపరుచాలి. అలాంటి సమస్యలను పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకొనే ప్రయత్నం చేయాలి. ఈ విధంగా మీరు ప్రస్తుతం ఆచరణలోగల సాంఘీక కేటగరీ అంతరాలను పూడ్చేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి. గిరిజన ప్రాంతాలలోని పిల్లలు వారి నేపథ్యాన్ని బట్టి జాతిపరమైన (typical) సమస్యలను ఎదుర్కొంటారు. గిరిజన ప్రజలు చాలా సుదూర (remote) ప్రాంతాలు, అడవులు, కొండ ప్రాంతాలలో నివసిస్తారు. ఈ పిల్లలను సమ్మిళితం చేయడానికి బోధనా భాషలు ఒక ప్రధానమైన ఆటంకం.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 3**

**ఈ కింది ప్రశ్నలకు సమాధానాలను ఇచ్చిన స్థలంలో రాయండి**

1. పాఠశాలలో గిరిజన పిల్లలను తరగతిలో సమ్మిళితం చేయడంలో భాషాపరమైన ఇబ్బందులను ఎదుర్కొనడానికి కొన్ని పద్ధతులను సూచించండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

అదే విధంగా ఇతర కేటగరీల పిల్లలు అనగా ముస్లింలు, శ్రామికులు, పట్టణ ప్రాంత అణగారిన పిల్లలు (urban deprived) వలస దారులు వెలివేయబడిన అనుభవాలు/సంఘటనలపై ప్రతిస్పందించండి. అలాంటి పిల్లలను రెగ్యులర్ పాఠశాలలో చేర్చుట తప్పనిసరని విద్యాహక్కు చట్టం చెబుతుంది. ప్రత్యేక అవసరాలుగల పిల్లలు (CWSN ) సమానత్వ సమస్యకు సంబంధించి అతి ముఖ్యమైన వర్గం. విద్యాహక్కు చట్టం వారికి కూడ నాణ్యతతో కూడిన సమ్మిళిత విద్య అందజేయాలని చెబుతుంది.

**గుణాత్మకత (Quality)**

**కృత్యం - 6**

మీరు బోధిస్తున్న తరగతిగదిని ఒక సారి జ్ఞప్తికి తెచ్చుకొండి. తరగతిగది లక్షణాలను కొన్నింటిని ఈ కింది విధంగా జాబితా తయారుచేయండి.

- తరగతిగదిలో స్థల వినియోగం.
- భౌతిక వసతులు - కుర్చీలు, బెంచీలు, టేబుళ్ళు అల్మార/ర్యాకులు వాటి అమరిక, నల్లబల్ల, బులెటిన్ బోర్డులు, ఇతరములు
- బోధనాభ్యసన సన్నివేశంలో పిల్లలు నిర్వహించే కృత్యాలు

- అభ్యాసకులు వారి భాగస్వామ్యం, వారితో మీ పరస్పర చర్యలు (interactions)
- మీ దార్శనిక తరగతిగదితో పోల్చిచూస్తే అది ఎలా ఉంది?

ఈ కృత్యం నిర్వహించడం ద్వారా అందుబాటు, సమానత్వం, గుణాత్మక సమస్యలను మధ్య దగ్గరి సంబంధం (connection) ఎలా ఉందో మీరు ఒక అవగాహనకు రాగలుగుతారు. "అతితక్కువ గుణత్మాకత, సమానత్వాన్ని ప్రభావితం చేస్తుంది. మరియు అతి తక్కువ సమానత్వం అతి తక్కువ గుణాత్మకతను పునర్బలనం గావిస్తుంది" అందువలన విద్యాహక్కు చట్టాన్ని అమలు పరుచుట గుణాత్మక విధానంవైపు మళ్ళింది (shifit) దీని వల్ల పరస్పరం పునర్బలనం చెందించే వివిధ అంశాలను అనగా విద్యాప్రణాళిక, పాఠ్యపుస్తకాలు, బోధనాభ్యసన సామాగ్రి, స్థలవినియోగం, మదింపు మరియు ఉపాధ్యాయ శిక్షణలపై సమగ్రంగా దృష్టి సారిస్తుంది.

విద్యా ప్రణాళిక రచన మూల్యాంకన విధానాలు రూపొందించుటకు విద్యాహక్కు చట్టం - 2009 ఎనిమిది (8) కారకాలను ప్రత్యేకంగా పేర్కొంది. ఈ ఎనిమిది కారకాలు శిశుకేంద్రిత అంశం, జాతీయ విద్యావిధానం - 1986/1992 మరియు జాతీయ విద్యా ప్రణాళిక చట్రం - 2005పై ఆధారపడ్డాయి.

ఈ ఎనిమిది కారకాలు గుణాత్మక ఎలిమెంటరీ విద్యాసాధనలో కీలకమైన అంశాలు అని మీరు తెలుసుకోవాలి. అవి కింది విధంగా ఉన్నాయి.

- రాజ్యాంగంలో పొందుపరుచుబడిన విలువలు
- పిల్లల సంపూర్ణమూర్తి మత్వ అభివృద్ధి
- పిల్లవానిలో జ్ఞానం, శక్త్యాత్మకత, ప్రతిభను నిర్మించుట
- వీలైనంత గరిష్టంగా శారీరక, మానసకి సామర్థ్యాల అభివృద్ధి
- విద్యార్థి కేంద్రిత, స్వేచ్ఛాయుత వాతావరణంలో కృత్యాలు, శోధనలు, అన్వేషణల ద్వారా అభ్యసనం గావించుట
- వీలైనంత వరకు బోధనా భాష పిల్లవానికి మాతృభాష అయిఉండాలి.
- పిల్లవాడిని, భయం, ఆందోళన ఒత్తిడిలనుండి స్వేచ్ఛను కల్పించి పిల్లలు తమ భావాలను స్వేచ్ఛగా ప్రకటించే విధంగా తయారుచేయుట
- పిల్లవాని జ్ఞానం, ఆ జ్ఞానం వినియోగింపై నిరంతర సమగ్ర మూల్యాంకనం గావించుట

పై చర్చల ద్వారా తక్కువ వసతులుగల పాఠశాల ఆశించిన మేరకు అందుబాటు, గుణాత్మకతను సాధించలేదని ముగింపు చేయవచ్చు. విద్యాప్రక్రియలో అందుబాటు, పిల్లలందరు స్వేచ్ఛగా, ఆనందంగా, సంపూర్ణంగా భాగస్వాములయ్యేటట్లు చూస్తుంది. ఆశించిన రీతిలో అందుబాటు గుణాత్మకతలో కలిసి పోతే అది విద్యకు సార్వత్రిక అందుబాటుగా సుస్థిరంగా ఉండిపోతుంది.

విద్యాహక్కు చట్టం – 2009లో ఎలిమెంటరీ విద్య అందుబాటు, సమానత్వం, గుణాత్మకత సమస్యలపై, ఇతర అంశాలు అనగా వనరులను పరిగణనలోకి తీసుకొని వాటిపై దృష్టి కేంద్రికరిస్తుంది. దీని గురించి తదుపరి సెషన్‌లో మీరు చదువుతారు.

### 5.3.3 పాఠశాల వనరులు – భౌతిక వసతులు

**కృత్యం – 7**

మీ పాఠశాల రికార్డుల నుండి ఈ కింది అంశాలపై వివరాలను సేకరించి ఒక నివేదిక తయారుచేయండి.

1. పాఠశాలలో నమోదైన మొత్తం విద్యార్థులు
2. నియమింపబడిన ఉపాధ్యాయులు
3. పాఠశాల యొక్క ఉపాధ్యాయ – విద్యార్థి నిష్పత్తి
4. శాశ్వత, కాంట్రాక్టు పద్ధతిలోగల ఉపాధ్యాయుల సంఖ్య, పారాటీచర్లు, బోధనకు నియుక్తువైన ఇతర సిబ్బంది.
5. మీ పాఠశాలలో గల తరగతిగదుల సంఖ్య, ఆట స్థలాలు
6. మీ పాఠశాల ఈ కింది వసతులను కల్గి ఉందా?
   - రక్షిత త్రాగునీరు
   - బాలబాలికలకు వేర్వేరుగా మూత్రశాలలు
   - సైకిళ్ళు, ఇతర వాహనాలకు పార్కింగ్ స్థలం
   - పాఠశాల చుట్టు ప్రహారీగోడ/కంచె
   - వికలాంగలుగల పిల్లలు – వారికి కూర్చుంటే ఏర్పాట్లు ర్యాంపులు

పై కృత్యం వలన మీరు మీ పాఠశాల భౌతిక వసతుల పరిస్థితిని గురించిన అవగాహన కలిగి ఉంటారు. అనేక ప్రభుత్వ పాఠశాలల్లో భౌతిక వసతులు తగినంతగా లేవని అంగీకరిస్తారు.

#### 5.3.3.1 పిల్లలు కూర్చుండదానికి గల స్థల సౌకర్యం, పిల్లలకు భద్రతా ఏర్పాటు

విద్యా హక్కు చట్టం – 2009 ప్రకారం నాణ్యమైన పాఠశాల మౌళిక వసతుల కల్పిన పాఠశాల అందుబాటు ప్రధానంగా నిర్ధారిస్తుంది. విద్యార్థులను పాఠశాలక ఆకర్షించుటకు, అందులో ప్రవేశం పొంది చదువుకొనసాగించుటకు అనువుగా ఆకర్షణీయమైన, ప్రేరణ కలిగించే, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని చట్టం సూచిస్తుంది.

నోట్స్

అందుకోసం, విద్యాహక్కు చట్టం అన్ని రకాల అంశాలుగల పాఠశాల మౌళిక వసతుల కొరకు కొన్ని నియమాలు ప్రమాణాలు పేర్కొంది. అవి

- పాఠశాలలు సమగ్ర భవనాన్ని కల్గి ప్రత్యేక లక్షణాలతో కూడి ఉండాలి. ఆ భవనలో అవసరమైన మేరకు తరగతిగదులు మూత్రశాలలు, త్రాగునీటి సౌకర్యం మధ్యాహ్న భోజన పథకం, వంటగది, ప్రహారీగోడ/కంచె, ఆటస్థలం క్రీడాసామాగ్రి, బోధనాభ్యసను సామాగ్రి, గ్రంథాలయం మరియు ప్రయోగశాల ఉండాలి.
- అవరోధాలు లేని అందుబాటు, భవన నిర్మాణం సాధారణ విద్యార్థులతో పాటు ప్రత్యేక అవసరాలుగల పిల్లలు స్వేచ్ఛగా పాఠశాల అంతట అనగా పాఠశాల ముఖ్య ద్వారం, తరగతిగది, ఆటస్థలం మూత్రశాలలు, గ్రంథాలయం, ప్రయోగశాలల్లోకి అటు ఇటు తరగడానికి వీలుగా ఉండాలి. ప్రస్తుత పాఠశాల భవనాలు అలాంటి సౌకర్యాలు కలిగి లేకుంటే వాటిని మార్పుచేయుటకు విద్యాహక్కు చట్టం వీలు కల్పిస్తుంది.
- ప్రమాదకర పరిస్థితుల నుండి కాపాడడానికి పాఠశాలలో తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలి. ప్రమాదకర పరిస్థితులు అనగా సహజంగా వచ్చే వరదలు, భూకంపాలు లేదా మానవహిత అగ్నిప్రమాదాలు లేదా భవన నిర్మాణ పరమైననివికావచ్చు. భవన నిర్మాణ సమయంలోనే భద్రతా పరమైన లక్షణాలను చేర్చాలి.

### 5.3.3.2 మధ్యాహ్న భోజన వసతి సౌకర్యం

భానతదేశమంతట దాదాపు 12 కోట్లు పిల్లలకు 12.66లక్షల పాఠశాలలు, విద్యా హామీ కేంద్రాల (EGS)లో పాఠశాల పౌష్టకాహార కార్యక్రమం విస్తరించడం బహుశ ప్రపంచంలోనే అతి పెద్ద పథకాలలో మధ్యాహ్న భోజన పథకం (MDM) ఒకటని మీకు తెలిసే ఉంటుంది. ఈ పథకం మీ పాఠశాలలో కూడ అమలుపరుచబడుతూ ఉంటుంది.

**కృత్యం - 8**

- మధ్యాహ్న భోజనపరంగా మీ పాఠశాల రికార్డులను పరిశీలించి పాఠశాల నమోదు, హాజరుపై మధ్యాహ్న భోజన ప్రభావం ఎలా ఉందో కనుగొనండి.
- మీ పాఠశాలలో గల సామాజిక తేడాల అంతరాలు పూడ్చడానికి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశ పెట్టడం ద్వారా కొన్ని చర్యలను సూచించండి.

ఈ దశలో దేశంలో మధ్యాహ్న భోజన పథకం నేపథ్యం గురించి సంక్షిప్తంగా తెలుసుకోవడంపై మీకు ఆసక్తిగా ఉంటుంది. మధ్యాహ్న భోజన పథకం 1925 సం॥లో ప్రథమంగా అననుకూల పిల్లలకోసం మద్రాసు మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రారంభింపబడింది. 1990 – 91 సం॥లో ఈ పథకం 12 రాష్ట్రాలలో ప్రారంభింపబడి చక్కటి గుర్తింపును (popularity) సంపాదించింది. తదనంతరం 1995 సం॥లో కేంద్ర ప్రభుత్వ సౌజన్యంతో ప్రారంభింపబడి దేశంలోని 2408 సమితులకు (blocks)

చేరువయ్యింది. పాఠశాలల్లోని పిల్లలందరికి సంతులిత పౌష్టికాహారం అందించడానికి ఈ పథకంలో మార్పుచేయబడింది. 2010 – 11 వ సం॥లో ఎలిమెంటరీ పాఠశాలల్లోని 11.36 కోట్ల పిల్లలకు దేశంలోగల 12.63 లక్షల పాఠశాల/సంస్థల ద్వారా మధ్యాహ్న భోజన అందించబడింది.

పిల్లల నమోదుపెంచడం, వారి హాజరు శాతాన్ని మెరుగుపరచడంలో ఈ పాఠశాల మధ్యాహ్న భోజన కార్యక్రమం ఒక వరంలాంటిది. ఇది పిల్లలకే కాకుండా (భోజనం చేసేవారికి) వారి తల్లిదండ్రులకు (ఒక అంతర్గత సబ్సిడి) ప్రోత్సాహకంగా పనిచేస్తుంది. ఈ పథకం పిల్లలు పాఠశాలకు హాజరుకావడానికి ఆకర్షవంతంగా తోడ్పడుతుంది. లేకుండా వారం పాఠశాలతో వెళ్ళడానికి విముఖత చూపేవారు.

ఈ మధ్యహ్నభోజన పథకం మరో అంశం, పౌష్టికాహార ప్రభావం. అత్యధిక పోషక విలువలు కలిగిన ఆహారం తక్కువ ఖర్చుతో నియమాల కనుగుణంగా అందరికి అందుతుంది. దీని ద్వారా కెలరీల తగ్గుదలను పరిష్కరించి మన దేహంలో అంతర్గత వ్యాధులు రాకుండా కాపాడుతుంది.

ఈ పథకం మరో అంశం సాంఘీకీకరణ పిల్లలందరు కలిసి భోజనం చేయడం, భోజనాన్ని పంచుకోవడం వల్ల సాంఘీక అవరోధాలు తొలగిపోతాయి.

### 5.3.3.3 రక్షిత త్రాగునీరు, మూత్రశాలలు, ఆటస్థలం, క్రీడా సౌకర్యాలు

**కృత్యం – 9**

సెక్షన్ 5.3.3లో మీ పాఠశాలలోగల రక్షిత త్రాగునీరు, మూత్రశాలల సౌకర్యాల గురించి కృత్యాన్ని నిర్వహించారు. దానిని గురించి మరొకసారి రాయండి.

- మూత్రశాలలు ఉపయోగానికి వీలుగా ఉన్నాయా?
- మూత్రశాలలకు తాళం వేయవచ్చా?
- అవి సాధారణ మూత్రశాలలెతే ఆ ప్రదేశంలో బాల, బాలికలు ఉపయోగించుకొనుటకు తగిన రక్షణ, భద్రతా ఏర్పాట్లు జరిగినాయా?
- ఉపాధ్యాయులకు, పిల్లలకు వేర్వేరుగా మూత్రశాలలున్నాయా?
- వాటికి నీటి సరఫరా అవుతుందా?
- పాఠశాలలో నీటి సరఫరా ఉందా? ఉంటే అది ఆరోగ్యకరంగా సరఫరా చేయబడి త్రాగడానికి వీలుగా ఉందా?

పాఠశాలలో త్రాగునీటివసతి, పారిశుధ్య సౌకర్యాలకు విద్యాహక్కు చట్టం ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తుంది. విద్యాహక్కుచట్టం – 2009 ప్రకారం పాఠశాల ఆవరణలో అలాంటి వసతులు తప్పనిసరి అని ఒక ఉపాధ్యాయుడుగా మీరు తెలుసుకొని ఉండాలి. చాలా వరకు పాఠశాలకు కొన్ని గ్రామీణ ప్రాంతాలలో మినహ SSA కింద మూత్రశాలలు, టాయిలేట్లు, త్రాగునీటి సరఫరా సమకుర్చబడినాయి. SSA పరిధిలోకిరాని గ్రామీణ పాఠశాలల్లో గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాకలోని త్రాగునీటి సరఫరా శాఖ ద్వారా అందించబడుతుంది.

నోట్స్

పిల్లలు ఆడుకోవడానికి, వినోదం పంచుకోవడానికి తగిన సౌకర్యాలు పాఠశాల కల్పించాలి. వసతి సదుపాయాల కల్పన ఆవకాశాలకు అనుగుణంగా స్థానిక సమాజాన్ని చైతన్య పరచడం ద్వారా పాఠశాలల్లో ఆటస్థలాలు నిర్వహించబడుతున్నాయి. స్థానిక సమాజ సభ్యులు 'శ్రమదానం' రూపంలోగాని 'విరాళాల' రూపంలోగాని సహకారం అందిస్తున్నారు. క్రీడా సామాగ్రికి సంబంధించి స్థానిక సమాజాన్ని ప్రేరేపించి పిల్లలకోసం సేకరించాలి.

విద్యాహక్కు చట్టం – 2009 ప్రకారం పాఠశాలలో ఏర్పాటు చేయవలసిన ఇతర సదుపాయాలు:

1. **వంటగదులు :** మధ్యాహ్న భోజనం వండడానికి పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన వంటగదులు నిర్మించబడుతున్నాయి.

2. **ప్రహరీగోడ లేదా కంచె :** పిల్లలకు, పాఠశాలలో గల వసతులు, వనరుల రక్షణకు, భద్రతకు ప్రహరీగోడ లేదా కంచె నిర్మాణం తప్పనిసరి దీని వల్ల ప్రమాదాల నుండి రక్షణ, పశువులు చెట్లు తిన కుండా ఉండడం, ఇతర అసాంఘీక కార్యకలాపాలు జరుగకుండా రక్షణ ఏర్పడుతుంది. పాఠశాల గార్డెన్‌ను ఏర్పాటు చేయవచ్చు. పాఠశాల ప్రాంగణం అంతా పచ్చదనంతో నిండి ఉంటుంది. భద్రత కల్పిస్తుంది. విద్యార్థి స్నేహ పూరితంగా ఉంటుంది.

3. **విద్యార్థి స్నేహ పూర్వక లక్షణాలను కల్పించుట :**





A. https://edutech debite.org/teacher training   B. https://mussobai similes : blogs pot.com/2010arachiene.html

**కృత్యం – 10**

పై రెండు రకాల తరగతుల చిత్రాలను పరిశీలించి పోల్చిచూడండి. విద్యార్థి స్నేహ పూర్వక లక్షణంతో అని ఎలాంటి పోలికలు భేదాలు కల్గిఉన్నాయి. ఉదాహరణకు విద్యార్థి కూర్చుండే స్థలం అమరిక, ఫర్నిచర్, విద్యార్థుల ఆసక్తి, ఉపాధ్యాయుని కృత్యం, మరియు ఇతర అంశాలు

విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా పాఠశాల భవనాలు నిర్మించబడి వినియోగించబడాలని మీరు అంగీకరించగలరు. సౌకర్యాలు ఉదాహరణతో విద్యార్థుల వయస్సుకు తగినట్లుగా ఉండాలి. త్రాగునీటిని వివిధ ఎత్తులలో అమర్చితే పిల్లలందరు త్రాగడానికి అనువుగా ఉంటుంది. కప్ బోర్డులు,

చాక్ బోర్డులు పిల్లలు ఉపయోగించే వీలుగా ఉండే ఎత్తులో ఉండాలి. పాఠశాలలో వివిధ స్థలాలు బోధనకు గరిష్టంగా ఉపయోగపడాలి. ఉదాహరణకు BaLa అభ్యసన ఉపకరణంగా భవనం (building as learning Aid) అనుభావన. 'బాల' అను భావనను అనేక రాష్ట్రాలు గరిష్టంగా పాఠశాల పరిసరాలలో ఏర్పాట్లు చేస్తున్నాయి. 'BaLA' ను అమలు చేస్తున్న పాఠశాలలు రంగు రంగులతో తరగతి గదులు, అడుగునేలలు (floor) వివిధ జ్యామితీయ ఆకారాలలో ఉన్నాయి. గోడలపై విద్యాసంబంధమైన అంశాలు చిత్రీకరించబడినాయి. ఫ్యాన్‌లు VIBGYOR రంగులలో పేయింట్ చేయబడినాయి.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 4**

**ఈ కింది ప్రశ్నలకు సమాధానాలను ఇచ్చిన స్థలంలో రాయండి**

1. మధ్యాహ్న భోజన పథకం ద్వారా పాఠశాల పిల్లలకు కలిగే రెండు ప్రయోజనాలను రాయండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

2. పాఠశాల లోపల పిల్లల రక్షణ కోసం విద్యాహక్కు చట్టం - 2009 పేర్కొన్న తప్పనిసరి సదుపాయాలను రెండిటిని వివరించండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 5.4 విద్యార్థి కేంద్రిత బోధనాభ్యసన ప్రక్రియను కల్పించుట

**కృత్యం - 11**

మీరు బోధించే పాఠ్యవిషయంలో అవుట్‌లైన్ పాఠ్యపథకాన్ని తయారుచేయండి. పథకం యొక్క అన్ని అంశాలు రాయండి ప్రత్యేకించి కింది వాటిని పేర్కొనండి.

- బోధనాభ్యసన ప్రక్రియలో అభ్యాసకులను నిమగ్నం చేయడానికి మీరు అనుసరించే వ్యూహాలు
- పాఠం బోధించే సందర్భంలో మీరు ఉపయోగించే బోధనాభ్యసన సామాగ్రి
- అభ్యాసకులు వినియోగించడానికి గల అదనపు వనరులు, గ్రంథాలయం, మీడియా, ఇందరి సామాజిక వనరులు

పాఠ్య బోధనకు మీరు అనుసరించిన వ్యూహం ఉపాధ్యాయ కేంద్రితమో లేదా విద్యార్థి కేంద్రితమో వర్గీకరించండి.

తరగతిగది ప్రక్రియలు గుణాత్మక విద్యపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిస్తాయి. ఎల్లప్పుడు విద్యార్థి కేంద్రిత విధానానికి ప్రాధాన్యత నివ్వడానికి మీరు అంగీకరించగలరని భావిస్తాను, అయినప్పటికి వాస్తవం ఏమిటంటే తరగతిగదిలో విద్యార్థి కేంద్రిత విధానాలను ఉపాధ్యాయులు ఉపయోగించాలని, జాతీయ విద్యా ప్రణాళిక చట్రం - 2005 (యన్‌సిఎఫ్ - 2005) నొక్కి చెప్పింది. మనమిప్పుడు గుణాత్మక విద్యా సాధనకు, విద్యాహక్కు చట్టం - 2009లో పేర్కొన్న విధంగా విద్యార్థి కేంద్రిత బోధనా విభానాలను గురించిన భావలను చర్చిద్దాం.

## 5.4.1 విద్యార్థి కేంద్రిత విధానం - భావన

విద్యార్థి కేంద్రిత బోధన విధానాన్ని ప్రోత్సహించడానికి దేశంలోని వివిధ ప్రాంతాలలో అనేక ప్రయోగాలు చేపట్టబడనాయి. ఉదాహరణకు తమిళనాడులో 'కృత్యాధార బోధనా' పద్ధతి, కర్నాటకలో 'నలికలి' కార్యక్రమం, మధ్యప్రదేశ్‌లో హౌసియంగాబాద్ 'విజ్ఞాన శాస్త్ర బోధనా కార్యక్రమం' అమలు జరుగుతుంది. ఈ కార్యక్రమాలలోని ప్రధాన దృష్టి అంతా పిల్లలను క్రియాశీలకంగా నిమగ్నం చేసి వారిలో విమర్శనాత్మక ఆలోచన, సమస్యా పరిష్కార నైపుణ్యాలను పెంపొందించి వారిలో సంపూర్ణ అభివృద్ధిని సాధించడం. పాఠశాల పరిస్థితులలో అభ్యాసకులకు గుణాత్మక విద్యను అందించుటను అవగాహన చేసుకోవడానికి తోడ్పడుటకు విద్యార్థి కేంద్రిత బోధనా విధానాలను మీరు వివరంగా చదివారు. ఇవన్ని కోర్సు - 3 ఎలిమెంటరి విద్య - బోధనాభ్యసన ప్రక్రియలలో చర్చించబడినాయి.

సాంప్రదాయ పద్ధతులలో తరగతిగది ప్రక్రియలను ఉపాధ్యాయుడు నియంత్రిస్తాడు. విద్యార్థులు కేవలం నిష్క్రియాత్మక శ్రోతలుగా ఉంటారు. విద్యార్థి కేంద్రిత విధానాలలో నిర్మాణాత్మక వాదం అను తత్త్వం ఇమిడి ఉంది. దీని ప్రకారం అభ్యాసకులు తమ పూర్వ జ్ఞానం ఆధారంగా నూతన జ్ఞానాన్ని నిర్మించుకుంటారు. అభ్యాసకులు తమ స్వంత విధానాలను ఏర్పరుచుకుంటారు. ఉపాధ్యాయుడు ఒక సౌకర్యకర్త పాత్ర నిర్వహిస్తాడు. అతడు అభ్యాసకుల కోసం, అభ్యాసన కృత్యాలను రూపొందించి వాటిని నిర్వహించుటలో పిల్లలకు మార్గ దర్శనం చేస్తాడు. అనుభవ పూర్వక అభ్యసన వ్యూహాన్ని ఉపయోగించడం ద్వారా విద్యార్థి కేంద్రిత విధానాన్ని అనుసరించవచ్చు. ఈ విధానంలో అభ్యసన కృత్యాలు/చర్యల ద్వారా ప్రారంభమై అభ్యాసకునిలో ప్రతిస్పందనాయుత ఆలోచనను ప్రోత్సహిస్తుంది సమస్యా పరిష్కారం అనేది మరొక విధానం. ఇందులో విద్యార్థులు పరికల్పనలు రూపొందించడం, పరిష్కారం మర్గాలు ప్రతిపాదించడం,ప్రయోగాలు నిర్వహించడం, సాధారణీకరణ, పరిష్కార మార్గాలు కనుగొనడం,ఫలితాలను పోల్చిచూడడం చేస్తారు. ఈ విధానాలు ఆలోచన పరిశీలన, విచారణ నైపుణ్యాల అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలను కల్పిస్తాయి. ఒక ఉపాధ్యాయునిగా మీరు అభ్యాసకులు వారి స్థానిక పరిస్థితులలో గడించే ప్రత్యక్ష అనుభవాల ద్వారా జ్ఞానాన్ని, నైపుణ్యాలను సంపాదించుకొనుటకు అనుమతించే విధానాలను అనుసరించాలి.

నోట్స్

### 5.4.2 అభ్యాసకుడిని అవగాహన చేసుకొనుట

పిల్లవాని సంపూర్ణ మూర్తిమత్వ అభివృద్ధికిగాను విద్యార్థి కేంద్రిత బోధనా విధానం, స్నేహ పూర్వక వాతావరణాన్ని అనుసరించు ప్రాధానత్యను విద్యాహక్కు చట్టం గుర్తిస్తుంది. పిల్లలు తమ అభ్యాసనాన్ని నిత్యజీవితంతో సంబంధాన్ని ఏర్పరుచకుంటూ జ్ఞాన నిర్మాణం చేసుకోవడంలో ఉపాధ్యాయుడు పిల్లవానిని ప్రేరేపిస్తూ సౌకర్య కర్తగా వ్యవహరిస్తాడు. అభ్యాసకుని గురించి ఉపాధ్యాయుడు కింది విధమైన పరిజ్ఞానాన్ని కల్గి ఉండాలి.

- అభ్యాసకుని అరోగ్యం, శారీరక అభివృద్ధి, అభ్యాసకుని వికాస దశలననుసరించి అభ్యసన అనుభవాలను కల్పించడం.
- అభ్యాసకుని మానసిక, శక్త్యాత్మక సామర్థ్యాలు, అభ్యాసకుల భాష, ప్రాంతం, గణితం, సంగీతం చలన సంబంధ పనులు వంటి సామర్థ్యాలలో తేడాలు కల్గి ఉంటారు. వారి వారి సామర్థ్య స్థాయిలను బట్టి అనువైన అభ్యసన అనుభవాలను కల్పించాలి.
- సంస్కృతి, అభ్యాసకుని సాంస్కృతిక పరమైన అనుభవాలు తన అభ్యసనపై చాలా ప్రభావాన్ని చూపుతాయి. అనగా గృహంలో, స్థానిక సమాజంలో, పాఠశాలలో, తోటి సమవయస్కులచే పొందిన అనుభవాలు. సాంస్కృతిక సందర్భాలను అర్థం చేసుకొని ఉపాధ్యాయుడు తదనుగుణంగా అభ్యసన అనుభవాలను కల్పించాలి.

మూల్యాంకనం బోధన తర్వాత చివరి కృత్యంగా కాకుండా, బోధనాభ్యసన ప్రక్రియలో ఒక అంతర్భాగమనే భావనగా విద్యాహక్కుచట్టం పునర్ నిర్వచించింది. జ్ఞానార్జన ఎంతవరకు జరిగిందో నిరంతరంగా తగిన పరిపుష్టి నివ్వడం మూల్యంకనం యొక్క ఉద్దేశ్యం. విద్యా హక్కు చట్టం ప్రకారం ఏ పిల్లవాన్ని, ఏ తరగతిలోనూ నిలిపి వేయకూడదు లేదా అనుత్తీర్ణుడని ప్రకటించకూడదు. ఎందుకంటే ప్రత్యేకంగా మూల్యాంకనం అనేదిలేదు. పరీక్ష పిల్లల్ని నిలిపివేసేస్థాయి. ఆధారిత పరీక్ష నిర్వహించబడుతుంది.

జాతీయ విద్యా ప్రణాళిక చట్టం – 2005 ఆమోదానికి అనుగుణంగా విద్యాహక్కుచట్టంలో విద్యార్థి కేంద్రిత బోధనాభ్యసన విధానం పొందుపరుచబడింది. ఒక పరిపూర్ణ దృక్పధాన్ని కల్గి ఉండుటకు మీరో పిల్లవాని ప్రవర్తన, వైఖరి, మూర్తిమత్వాన్ని పరిశీలించాలి. పాఠశాలలోని వివిధ పాఠ్య విషయాలలో అభ్యాసకుడు జ్ఞానార్జన వేసినంతమాత్రన అది సంపూర్ణ సాధానకానేరదు.

పాఠశాల ద్వారా నాణ్యమైన విద్యాను అందించి పిల్లవాని సంపూర్ణభివృద్ధికి తోడ్పడంలో ఉపాధ్యాయనిగా మీరు కీలకపాత్రను పోషించాలి. పిల్లల ప్రపంచాన్ని అర్థం చేసుకొనే వారి హక్కులు, అవకాశాల గురించి మీరు తెలుసు కోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

నోట్స్

## 5.6 సారాంశం

ఈ యూనిట్‌లో సార్వత్రిక ఎలిమెంటరీ విద్యాసాధనకు అవసరమైన విధానానికి మార్పుచెందడం జరిగిందని మీరు నేర్చుకున్నారు. UEE సాధనలో గతంలో గల ప్రోత్సహక ఆధారిత విధానం నుండి హక్కుల ఆధారిత విధానం వైపు మళ్ళించడంపై విద్యాహక్కు చట్టం - 2009 దృష్టి సారించింది. సంబంధిత వయస్సుగల పిల్లలకు సమానత్వంతో కూడిన నాణ్యమైన విద్యను అందించడానికిగాను విద్యలో హక్కుల ఆధారిత విధానాన్ని గురించి ఈ యూనిట్ వివరంచింది. అలాగే ఆరోగ్యవంతమైన పాఠశాలవాతావరణం, భద్రతావాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయుని పాత్రను, బాధ్యతను పేర్కొనడం జరిగింది. విద్యాహక్కు ఒక మానవహక్కుగా మరియు రాజ్యం/రాష్ట్రం ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించడానికి చర్యలు చూపట్టాలని తెలుపబడింది. అందుబాటు, సమానత్వం గుణాత్మకత భావనలు సమగ్ర రూపంగా పాఠశాల సంపూర్ణ అభివృద్ధి విధానం గూర్చి చర్చింబడింది. పాఠశాల భౌతిక, సాంఘీక అందుబాటు ప్రాధాన్యత, అందులో పాఠశాల ఉపాధ్యాయుడు వివక్షరహితంగా అన్ని వర్గాల పిల్లలను తరగతిలో చేర్చడం, వారందరిని ఉపాధ్యాయుడు ఒకే విధంగా చూడడం గురించి వివరంగా తెలుపబడింది. విద్యాహక్కు చట్టం పేర్కొన్న 'సమానత్వ' సమస్యలు అనగా లింగవివక్షత, తననుకూల, అణగారిన వర్గాల సమస్యలను వర్ణించడం జరిగింది. నాణ్యత అందుబాటు, సమానత్వంపై ఆధారపడి ఉంటుందనే భావనను కూడా యూనిట్ చర్చించింది. విద్యాహక్కుచట్టం ప్రకారం పాఠశాలలో ఉండవలసిన భౌతిక సదుపాయాలను వివరంగా పేర్కొనడం జరిగింది. ఎలిమెంటరీ పాఠశాల వల్ల లందరు పాఠశాలలో మౌళిక వసతులైన తరగతి గదులు, ఆటస్థలం, గ్రంథాలయం క్రీడా సామాగ్రి మూత్రశాలలు, రక్షిత త్రాగునీటిని పొందడం వారి హక్కు దానికి తోడు విద్యా సంబంధమైన ఉపాధ్యాయలు విద్యాప్రణాళిక, పాఠ్యపుస్తకాలు, అనుసరించే విద్యార్థి కేంద్రిత స్నేహపూర్వక బోధనాభ్యసన విధానాలు కూడ చర్చించబడినవి. విద్యాహక్కు చట్టం - 2009లో పేర్కొన్న సదుపాయాలు/ హక్కులు తెలుసుకొని  పిల్లల సంపూర్ణ మూర్తిమత్వ అభివృద్ధి సాధనకు ఒక సౌకర్య కర్తగా ఉపాధ్యాయునిపాత్రను ఈ యూనిట్ విశదీకరించింది.

## 5.6 మీ ప్రగతిని సమీక్షించుకోండి - సమాధానాలు

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 1**

1. ఎ. బాలికలకు 18 సం॥లు, బాలురకు 21 సం॥లు

   బి. 18 సం॥లకు పై బడిన

   సి. 18 సం॥లకు పై బడిన

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 2**

1. 18 సం॥ల వయస్సులోపలగల పిల్లలందరిని ప్రమాదకర పనుల నుండి కాపాడే హక్కు (అధికరణం - 24) ; ఆ వయస్సుకు, సామర్థ్యానికి సరిపడని వృత్తులో ఆర్థిక అవసరాలు దృష్టా వేధింపుల నుండి కాపాడే హక్కు (అధికరణం - 39e)

నోట్స్

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 3**

1. ఎ. గిరిజన భాషలో బోధనాభ్యసన సామాగ్రిని అభివృద్ధి పరుచుటకు స్థానిక సమాజంలోని నైపుణ్యంగల వ్యక్తుల సేవలను వినియోగించుకోవాలి.

   బి. తరగతిగదిలో గిరిజన విద్యార్థులను అవగాహన చేసికొనుటకు గిరిజన సంస్కృతి, సంప్రదాయాలపట్ల గిరిజనేతర ఉపాధ్యాయులను చైతన్యపరచాలి.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 4**

1. (i) మధ్యాహ్న భోజన పథకం పాఠశాలకు హాజరుకావడంపై విద్యార్థులతో పాటు పిల్లలందరికి ఒక ప్రోత్సాహకంగా పనిచేస్తుంది. పాఠశాలవైపు పిల్లలను ఆకర్షిస్తుంది. ఇది పాఠశాలలో పిల్లల హాజరును పెంచడానికి ఒక వరంలాంటిది. పోషకారలేమి (malnourished)తక్కువ ఆహారం లభ్య అయ్యే (under nourished) పిల్లలను పోషణ స్థాయిలను మెరుగు పరుస్తుంది.

   (ii) సహజ, మానవ నిర్మిత ప్రమాదకర పరిస్థితుల నుండి పిల్లలను రక్షించే లక్షణాలుగల మౌళిక వసతులను పాఠశాలలో కల్పించాలి.

2. (i) గడ్డి అనే పశువుల బారి నుండి, అపరిచితులు, అసాంఘీక కార్యకలాపాలు సాగించే వ్యక్తులనుండి, ఇతర సంబంధిత అవరోధాల (disturbances) నుండి కాపాడుటకు పాఠశాల చుట్టు ప్రహరీగోడ లేక కంచె నిర్మించాలి.

   (ii) పాఠశాల భవనం, భూకంపాల బారి నుండి రక్షింప బడేటట్లు నిర్మించాలి

## 5.7 సంప్రదింపు గ్రంథాలు


1. Chinobo, Joseph.P.G.(2005): Issues in Basic Education in Developing Countries: An Exploration of Policy Options for Improved Delivery. Journal of International Cooperation in Education. Volume 8, No: 1, pp 129-152. Retrieved (20-09-2011) from http://home.hiroshima-u.ac.jp/cice/chimombo8-1.pdf

2. DEP-SSA, IGNOU (2007): Effective Classroom Processes (A Resource Book)

3. Pajankar, V.D. and Pajankar, P.V. (2010). Development of School Education Status in India. Journal of Social science, 22(1), pp 15-23. Retrieved (30-09-2011) from http://www.krepublishers.com/02-Journals/JSS/JSS-22-0-000-10-Web/JSS-22-1-000-10-Abst-PDF/JSS-22-1-015-10-935-

4. Public Report on Basic Education in India (1999) : Oxford University Press, New Delhi

నోట్స్

5. Right to Education Act 2010, Government of India. Journal of Social Science, 22(1).Retrieved (20-09-2011) from http://www.education.nic.in/elementary/free%20and%20compulsory.pdf

6. Sarva Shiksha Abhiyan, Framework of Implementation (16-12-2010). Retrieved (24-09-2011) from http://www.cips.org.in/public-sector-systemsgovernment innovations/documents/articles/draft_ssa_framework.pdf

7. Sarva Shiksha Abhiyan, Framework of Implementation (Revised 09-06-2011). Retrieved (24-09-2011) from http://ssa.nic.in/page_portletlinks?foldername=ssa-framework

8. S. Kishore (18th April, 2011). Report of the Special Rapporteur on the Right to Education Retrieved ( 17-10-2011) from http://www.vvob.be/intranet/files/a-hrc-17-29.pdf

9. Sharma, S (2006). Learner Centered Approaches, in Santosh Sharma (ed) Constructivist Approaches to Teaching and Learning. Handbook for teachers of Secondary Stage, NCERT, New Delhi

**Web Resources (Accessed on 24-09-2011)**

1. www.cips.org.in/public-sector-systems-government-innovation/docments/articles/draft-ssa-framework.pdf
2. http://www.indg.in/primary-education/education-as-fundamental-humanright/education-as-fundamental-and-human-right-1
3. http://mdm.nic.in/
4. http://www.ecoliteracy.org/teach
5. www.asercentre.org
6. https://edutechdebate.org/teacher-training/we-cannot-train-more-teacherswe-must-empower-them-with-technology/
7. http://www.studentsoftheworld.info/sites/society/childabuse.php
8. http://www.pluggd.in/right-to-education-fundamental-right-in-india-297/
9. http://www.thehindu.com/education/article2134454.ece
10. http://mumbaismiles.blogspot.com/2010_05_01_archive.html

## 5.8 అభ్యసన కృత్యాలు

1. విద్యా హక్కు యొక్క ముఖ్య లక్షణాలను వివరించండి.
2. పిల్లలకు అవసరమైన ఆరోగ్యకర పరిసరాలను కల్పించుటలో పాఠశాలలోని ఏయే వనరులు సహాయపడతాయి?